నేడు జిల్లాకు చంద్రబాబు రాక

ప్రజాశక్తి - కడప ప్రతినిధి



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పరిశీలించనున్నారు. ఈమేరకు చంద్రబాబు పర్యటన షెడ్యూల్ ఖరారైంది. బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పర్యటించనున్నారు. జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులైన చిత్రావతి లిఫ్ట్, గండి కోట ప్రాజెక్టుల్ని సందర్శించనున్నారు. అనంతరం కొండాపురం మండలం కేంద్రం నుంచి సింహాద్రిపురం మీదుగా పులివెందుల వరకు పర్యటించనున్నారు. అనంతరం మార్కెట్‌యార్డు నుంచి పులివెందుల వరకు రోడ్‌షో చేపట్టనున్నారు. తర్వాత పులివెందుల పూల అంగళ్ల వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నారు.

పసుపు ధరలకు రెక్కలు

పసుపు ధరకు రెక్కలొచ్చాయి. ధర రోజు రోజుకు పెరుగుతుండడంతో రైతులు, వ్యాపారుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. మూడు సంవత్సరాలుగా మార్కెట్‌లో పసుపుకు ధర లేదు. ప్రస్తుతం మంచి ధర లభిస్తోంది. పసుపు కొనుగోలు ప్రారంభంలో రూ.4600లు వుండేది. శుక్రవారం నుంచి బహిరంగ మార్కెట్‌లో క్వింటా ఫింగర్ పసుపు ధర రూ.10,025లు పలికింది.. ముందుగా తక్కువ ధరలతో విక్రయించుకున్న తర్వాత ప్రస్తుతం ధరలు పెరిగాయని రైతులు, రైతు సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

క్వింటాకు రూ.10,025 చెల్లింపు రైతుల్లో ఆనందోత్సాహాలు

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

2022-23 ఏడాదిలో ఉమ్మడి జిల్లాలోని పోరుమామిళ్ల, సిద్దవటం, ఖాజీపేట, మైదుకూరు, పెండ్లిమర్రి, జమ్మలమడుగు, దువ్వూరు, ఒంటిమిట్ట, రాజంపేట, రైల్వేకూడూరు, చిట్వేలి, నందలూరు, ఓబులవారిపల్లెలతో పాటు పలు మండలాల పరిధిలో 4,122 మంది రైతులు 4783.500 ఎకరాల్లో పసుపు సాగు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ప్రభుత్వం పసుపుకు రూ.6,850లు మద్దతు ధర కల్పించింది. రైతులు పండించిన పసుపును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు జిల్లాలో ఆరు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది జూన్ 2వ తేదీ నుండి పసుపు కొనుళ్లను ప్రారంభించింది. పసుపు కొనుగోలు ప్రారంభంలో పసుపు క్వింటాలు రూ.4 వేల నుంచి రూ.4,600లు ఉండేది. అనంతరం ధర రాను రాను పెరుగుతూ వచ్చింది. చాలా మంది రైతులు విక్రయించుకోగా, మరి కొంత మంది ఇళ్లల్లో స్టాక్ ఉంచుకున్నారు. ప్రారంభంలో పసుపు ధరలు తక్కువగా వుండడంతో ప్రభుత్వం రూ.6,850లు ప్రకటించడంతో రైతులు వ్యాపారులకు పసుపును అమ్మేందుకు ఆసక్తి చూపలేదు. వ్యాపారులు కూడా రేటు పెంచాల్సి పరిస్థితి నెలకొంది.

క్వింటా రూ.1025

ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో బుధవారం క్వింటాలు ఫింగర్ పసుపు ధర రూ.10,025లు కాగా, బల్బ్ పసుపు (ఉంట కొమ్ము) రూ.10 వేలులు పలికింది. బహిరంగ మార్కెట్‌లో పసుపు తక్కువగా వస్తుండడంతో పసుపు రేటుకు డిమాండ్ పెరిగింది. ఈ నెల 12వ తేదీ నుండి పసుపు ధరలుపెరుగుతూ వచ్చాయి. ఈ నెల 12వ తేదీన క్వింటా ఫింగర్ పసుపు ధర రూ.7వేలు పలికింది. పసుపు రేట్లు ఈ నెల 12 నుండి పెరుగుతూ వచ్చి ప్రస్తుతం ఫింగర్ పసుపు క్వింటాలు రూ.10,025లుకు చేరుకొంది. రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మార్కెటింగ్ మాయే

రైతులు పసుపు పంటను విక్రయించుకున్న తర్వాత రేట్లు పెరగడం మార్కెటింగ్ మాయే. పసుపు కొనుగోలు మొదట్లో క్వింటాలు రూ.4,600 ఉండేది. పంటను విక్రయించుకున్న తర్వాత రేట్లు పెరగడం వల్ల రైతులకు ప్రయోజనం ఉండదు. స్టాక్ ఉంచుకుని విక్రయించు కుంటున్న రైతులకు లాభదాయకం.

- దస్తగిరిరెడ్డి, జిల్లా కార్యదర్శి, ఎపి రైతు సంఘం. కడప.

కమిషనర్ బదిలీకి కసరత్తు!

ముఖ్యనేత స్థావరంలో కార్పొరేటర్ల భేటీ
కమిషనర్ వైపునకే కార్పొరేటర్లు మొగ్గు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప కార్పొరేషన్ కమిషనర్ సూర్యసాయిప్రవీన్‌చంద్ బదిలీకి మంత్రాంగం నడుస్తోంది. నగరానికి చెందిన ముఖ్యనేత 38 మంది కార్పొరేటర్లను పిలిపించుకుని రహస్య సమావేశం నిర్వహించినట్లు ప్రచారం. వైసిపికి చెందిన ముఖ్య నేత స్వగృహంలో సోమవారం సాయంత్రం 38 మంది కార్పొరేటర్లు సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఐదు నుంచి 10 మంది కార్పొరేటర్లు కమిషనర్ బదిలీకి మొగ్గు చూపించినట్లు సమాచారం. మిగిలిన 28 మందికిపైగా కార్పొరేటర్లు కమిషనర్ కారణంగానే కార్పొరేషన్‌లో అభివృద్ధి జరుగుతోందని, ఇటువంటి కీలక సమయంలో కమిషనర్‌ను బదిలీ చేయించడం తగదనే అభిప్రాయ పడినట్లు తెలిసింది. ముఖ్యనేత చేసేదేమీ లేక మిన్నకుండిపోయినట్లు సమాచారం. కార్పొరేషన్ కమిషనర్‌ను బదిలీ చేయడానికి అవసరమైన కారణాలు లేకపోవడం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కమిషనర్ బదిలీ గురించి నేరుగా చెప్పగలిగే ధైర్యం లేకపోవడంతో ఆలోచనల్లో పడినట్లు తెలుస్తోంది. డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా మొదలుకుని మేయర్ వరకు తమకు ఏమి చేశారని పలువురు కార్పొరేటర్లు ప్రశ్నించినట్లు సమాచారం. ఇటువంటి పరిస్థితుల్లో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఎలా గెలవాలని ప్రశ్నించినట్లు తెలిసింది. ఇదే తరహాలో ముందుకెళ్తే కార్పొరేటర్లు ఆర్థికంగా బలహీన పడతారని, దాని ప్రభావం ఎన్నికల్లో విజయావకాశాలపై పడుతుందని భావనతో ఉన్నట్లు తెలుస్తోంది.

కమిషనర్ బదిలీకి ఎమ్మెల్యే, మేయర్ తహతహ : టిడిపి

ప్రజాశక్తి- కడప అర్బన్

కడప ఎమ్మెల్యే, కార్పొరేషన్ మేయర్ అవి నీతికి అడ్డుగా ఉన్న కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్‌ను బదిలీ చేయించేందుకు తహతహలాడుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి విమ ర్శించారు. మంగళవారం గాయత్రి టవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని నగరాభివృద్ధికి కృషి చేస్తున్న ఐఎఎస్ అధికారిని బదిలీ చేయిం చాల నుకోవడం సరికాదన్నారు. భూ ఆక్రమణలు పెచ్చు మీరిపోయాయని, అక్రమ లే అవుట్‌లో పోలీసులతో కుమ్మక్కై, దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. డిఎస్‌పి కార్యాలయంలోనే భూ సెటిల్మెంట్లు చేస్తు న్నారని తెలిపారు. వైసిపి నాయకుల ఒత్తిళ్లకు పోలీసులు లొంగి భూ హక్కు దారులతో సెటిల్‌మెంట్‌కు ఒప్పి స్తున్నారని విమర్శిస్తున్నారు. భూ దందాల వల్ల హత్యలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. సామాన్యుల జాగాలు కబ్జా చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ కమిషనర్ ఉంటే వాటాలు రావన్న ఉద్దేశంతోనే వైసిపి నాయకులు బదిలీ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నగరంలో ఎన్నో లేఅవుట్లు వెలిశాయని, అందులో ఒక్కదానికి మాత్రమే అనుమతి ఉందన్నారు. బుగ్గ వంక సుందరీ కరణ బాధ్యత కమిషనర్‌కు అప్పగించి ఉంటే న్యాయం జరిగే దన్నారు. వైసిపి నాయకుల ప్రలోభాలతో జగన్ కమిష నర్‌ను బదిలీ చేస్తే అవినీతిని ప్రోత్సహించినట్లే అవుతుందని తెలిపారు.

మణిపూర్‌లో మారణహోమం ఆపాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

మణిపూర్‌లో 3 నెలలుగా కొనసాగుతున్న మారణహోమం ఆపాలని జెవివి గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఓబుల్ రెడ్డి కోరారు. మంగళవారం గాయత్రి జూనియర్ కళాశాల ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు వందమంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 300 మంది తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్నారని తెలిపారు. గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం దుర్ఘటన అమానవీయం, అమానుషం అన్నారు. ఇంత అరాచకం జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అయిన సకాలంలో స్పందించి ఉన్మాద చర్యలను అదుపు చేయలేకపోవడం గర్హనీయమన్నారు. మణిపూర్‌లో రేగుతున్న మంటలకు కారణాలపై భిన్న వాదనలు వినిపిస్తున్నప్పటికీ పరిశీలకులు, ప్రజా ప్రతినిధులు, ప్రగతిశీల మేధావుల, ప్రజాపక్ష వాదుల కథనాల ప్రకారం జరుగుతున్న ఉన్మాద దాడులు వెనుక కార్పొరేట్ మతోన్మాదుల రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలే అసలు కారణమని స్పష్టమవుతోందని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని మంటగలిపి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసే ఇటువంటి అరాచక శక్తుల ఆగడాలను కేంద్ర ప్రభుత్వం సమర్ధవంతంగా సకాలంలో అరికట్టలేకపోవడం అభ్యంతరకరమని తెలిపారు. ఈ పరిణామాలన్నింటిని జనవిజ్ఞాన వేదిక తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. వెంటనే మణిపూర్ లో శాంతి భద్రతలను కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల అమానవీయంగా దాడి చేసి వారి మానాలను హరించిన ఉన్మాదులను కఠినంగా శిక్షించి, బాధిత మహిళలకు తగు రక్షణ, ఉపశమన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక మహిళా విభాగం సమతా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సమతా విభాగం కామేశ్వరమ్మ, సరస్వతి, సునీత , రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కడప సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివరామ్ కిరణ్ కుమార్, డాక్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు షామీర్, రామాంజనేయులు, కార్యదర్శి రాయల్ అబ్దుల్ కరీముల్లా, మధుసూదన్, రూతు మేరీ, నరసింహ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రాజు, లోక్ సత్తా శ్రీ కృష్ణ, గాయత్రి కళాశాల విద్యార్థినులు హాజరయ్యారు.

నేడు చిత్రలేఖన పోటీలు

వల్లూరు : 'ఆడుదాం ఆంధ్ర 2023- 2024' అనే కార్యక్రమంలో భాగంగా నేడు విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారిని లిల్లెమ్మ తెలిపారు. మంగళవారం వల్లూరు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కె. శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ లోగో మస్కట్ అనే అంశం మీద 9,10, ఇంటర్మీడియట్ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తామన్నారు.

నేడు వైఎస్ఆర్ ఇంటలెక్చువల్ ఫోరం సదస్సు

కడప అర్బన్ : నగరంలోని మానస ఇన్ హోటల్ సమావేశ మందిరంలో ఈనెల 2న ఉదయం 10 గంటలకు అవర్ స్టేట్ అవర్ లీడర్ వైఎస్ఆర్ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించనున్నట్లు ఫోరం రాయలసీమ కన్వీనర్ లయన్ కె. చిన్నపరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, నగర మేయర్ సురేష్ బాబు, ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శాంతమూర్తి హాజరవుతారని పేర్కొన్నారు. 'సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం' అనే అంశంపై జరిగే సదస్సుకు నగరంలోని మేధావులు అందరూ హాజరై తమ అభిప్రాయాలు తెలపాలని పేర్కొన్నారు.

సేవాశ్రమానికి టివి వితరణ

కలసపాడు : పట్టణానికి చెందిన మానవతావాది, తెలుగు గంగ ఉద్యోగి అయిన బుడత మదన్‌మోహన్ యాదవ్ మంగళవారం వివేకానంద సేవాశ్రమానికి టీవీ అందజేశారు. ఈ సందర్భంగా దాతమాట్లాడుతూ వివేకానంద సేవాశ్రమంలోని అభాగ్యుల కాలక్షేపం కోసం తన తల్లి కీర్తిశేషులు బుడత సావిత్రమ్మ, తన ధర్మపత్ని బుడత సుభాషిని జ్ఞాపకార్థం టీవీని అందించానని పేర్కొన్నారు. అనాథలకు అమోఘమైన సేవలు చేస్తున్న వివేకానంద సేవాశ్రమానికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలన్నారు. టీవీ అందించిన మదన్‌కు వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

రామాలయంలో పౌర్ణమి కల్యాణం

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. టిటిడి అధికారులు, ఆలయ అర్చకులు వేద పండితులు శాస్త్రోయుక్తంగా కల్యాణాన్ని కనులు పండుగ నిర్వహించారు మండల, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విశేషంగా వచ్చి తిలకించారు స్వామి అమ్మవార్లకు భక్తులు పట్టు వస్త్రాలు, పూలమాలలు సమర్పించారు. కార్యక్రమంలో టిటిడి ఆలయ ఇన్‌స్పెక్టర్, టిటిడి అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్
కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన

ప్రజాశక్తి- కడప అర్బన్

కడప కార్పొరేషన్ ఎదుట నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఆప్కాస్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు. కోవిడ్‌లో తీసుకున్న కార్మికులను అప్కాస్‌లోకి బదిలీ చేయాలని చెప్పారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన కార్మికులందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని తెలిపారు. రక్షణ పరికరాలు అందించాలని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపాల్, ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి గోపి, నగర అధ్యక్షులు సుంకర రవి, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు, నాయకులు ప్రకాష్, శ్రీరామ్, ఆనంద్, దస్తగిరమ్మ, కొండమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

బద్వేలు : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ స్థానిక మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయించారు. తమ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని విడనాడాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, సరెండర్ లీవులు, కోవిడ్-19 విపత్తులో పనిచేస్తూ మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేసే దిశగా ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని లేనిపక్షంలో రాబోవు రోజులలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె నిర్వహించవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు ఎం. గౌతమి, పట్టణ అధ్యక్షురాలు జి. అనంతమ్మ, వడ్డెర వృత్తిదారుల సంఘం పట్టణ నాయకులు జి. సుబ్బరాయుడు, మున్సిపల్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు పులి శ్యాం ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాలహరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, కోశాధికారి కాలువ శివకుమార్, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు బద్వేల్ ప్రవీణ్ కుమార్ నాగరపు సత్తిరాజు, కమిటీ సభ్యులు ఇండ్ల చంద్రశేఖర్, పద్మిశెట్టి రామయ్య పాల్గొన్నారు.

పాఠశాల భద్రతను పర్యవేక్షించాలి

వల్లూరు : మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల భద్రత పర్యవేక్షించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వై. రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో పాఠశాల భద్రత కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డిఇఒ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాల భద్రతను పర్యవేక్షించాలని, పాఠశాల ఉపాధ్యాయులకు మండల కమిటీ సూచనలు ఇచ్చి మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలలోని పిల్లలకు ఎటువంటి అభద్రత లోపించకుండా చూడాలని చెప్పారు. అనంతరం ఉపాధ్యాయులు, ఎంఇఒలు డిఇఒను సన్మానించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శంకర్రావు, ఎంఇఒ లిల్లెమ్మ, ఎంపిడిఒ జుబేదా, ఎంఇఒ-2 విజయ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కె. శ్రీనివాసులు , పాఠశాల సేఫ్టీ మానిటరింగ్ ఆఫీసర్ ఎస్. రమేష్ బాబు మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

ఘనంగా పీర్ల పండుగ

పోరుమామిళ్ల టౌన్ : పట్టణంలో మొహర్రం పండుగను పురస్కరించుకొని పీర్లను చావిళ్లలో అలంకరించి భక్తిశ్రద్ధలతో కులమతాలకతీతంగా, హిందూ ముస్లింలందరూ కలిసి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గుమ్మటాలతోను పీర్ల ఊరేగింపు తో పట్టణమంతా సందడి వాతావరణం ఏర్పడింది. ప్రధానంగా మూడు చావిళ్లల్లో ఏర్పాటు చేసిన పీర్లన్నింటిని ఒక్కచోటికి చేర్చారు. పోరుమామిళ్ల సిఐ సురేష్ రెడ్డి, ఎస్ఐ మల్లికార్జునరెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించి, పండుగను ఒక మంచి వాతావరణంలో నిర్వహించుకునేందుకు సహకరించారు.

బాలగంగాధర్ తిలక్ వర్ధంతి

ప్రజాశక్తి - కడప అర్బన్

బాలగంగాధర్ తిలక్ వర్ధంతి మంగళవారం అల్ షిఫా మానసిక పునరావాస కేంద్రంలో నిర్వహించారు. తిలక్ చిత్రపటానికి ప్రముఖ యోగానిపుణులు డాక్టర్ రంగనాథరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య కార్యదర్శి కొండూరు జనార్ధన్ రాజు, పునరావాస కేంద్రం నిర్వాహకులు రఫీ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేశవ్ గంగాధర్ తిలక్ ఒక భారతీయ జాతీయవాది , ఉపాధ్యాయుడు, స్వాతంత్ర్య కార్యకర్త అన్నారు. తిలక్ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి మొదటి నాయకుడు, బ్రిటిష్ వలస అధికారులు అతన్ని 'భారత అశాంతికి తండ్రి' అని పిలిచారని పేర్కొన్నారు. అతనికి 'లోకమాన' ఈనే బిరుదు కూడా ఇచ్చారని చెప్పారు. మహాత్మా గాంధీ ఆయన్ను 'ఆధునిక భారతదేశపు మేకర్' అని పిలిచారని పేర్కొన్నారు. అనంతరం పిల్లలకు బిస్కెట్లను, చాక్లెట్లను పంచిపెట్టారు. కార్యక్రమంలో అల్ షిఫా విద్యార్థులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే సుస్థిరాభివృద్ధి : ఆర్‌డిఒ

బద్వేలు : ప్రజల సహకారంతోనే బద్వేల్ సుస్థిరాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్‌డిఒ ఆకుల వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఫారెస్టు ఆయాశాఖల అధికారులతో కిలో మీటరు నడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లీన్ బద్వేల్, గ్రీన్ బద్వేల్, నో ప్లాస్టిక్ బద్వేలుగా ప్రజలందరి సహకారంతో సాకారం చేయాలని పేర్కొన్నారు. భావి తరాలకు సుస్థిర బద్వేల్ అందించడం కోసం చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో సుమారుగా 15 వేల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టు కున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావి తరాలకు సుస్థిర బద్వేలును అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె వి కృష్ణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

కడప అర్బన్ : విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యనిర్వాహక అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, మల్లికార్జున డిమాండ్ చేశారు. మంగళవారం విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్‌సి - 2022 వెంటనే అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు. ఎనర్జీ అసిస్టెంట్, జెఎల్ఎం గ్రేడ్ -2 వారిని సంస్థలో విలీనం చేయాలని తెలిపారు. ఇపిఎఫ్, జిపిఎఫ్ అందరికీ వర్తింపజేయాలని కోరారు. నిరసనలో డివిజన్ కార్యదర్శి సివి సుబ్బయ్య సెంట్రల్ ఆఫీస్ యూనియన్ నాయకులు రవి శేఖర్, ఉద్యోగులు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

కడప అర్బన్ : ముఖ్యమంత్రి బామ్మర్ది ఇ.సి. సురేంద్రనాథ్‌రెడ్డిని వైవీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అక్రమ నియామకంగా నియమించారని, దీనిపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయ విసి చింతా సుధాకర్, పాలకమండలి సభ్యులు కలిసి ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా అక్రమ పద్ధతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఈసీ సురేంద్రరెడ్డిని నియమించారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక విశ్వవి ద్యాలయాల్లో పీజీలు, పిహెచ్‌డిలు, సెట్ పూర్తిచేసుకుని అసిస్టెంట్ ప్రొఫెసర్ కోసం చాలామంది నిరుద్యోగులు ఎదురు చూస్తుంటే యుజిసి విరుద్ధంగా నియమించడం దారుణమన్నారు.

వేతన సవరణ చర్చలు ప్రారంభించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి

బ్యాంకుల్లో లాగా, ఇతర సంస్థల్లో లాగా 30 శాతం ఫ్యామిలీ పెన్షన్ చెల్లించాలని, కొత్త పెన్షన్ స్కీంలో 14 శాతం యాజమాన్యం వాటా చెల్లించాలని, వేతన సవరణ చర్చలు తక్షణం ప్రారంభించాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రపాల్, పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి సుధీకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ఎదుట యూనియన్ అధ్యక్షులు అవధానం శ్రీనివాస్ సమన్వయంలో ఎల్ఐసి సంఘాల దేశవ్యాప్త సంయుక్త కార్యాచరణ పిలుపుమేరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఫ్యామిలీ పెన్షన్ 30 శాతానికి పెంచాలని ఎల్ఐసి 2019లోనే కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసినా, ఇంతవరకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేదని వాపోయారు. కేంద్ర ప్రభుత్వంలో, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 2010 తర్వాత చేరిన వారందరికీ నూతన పెన్షన్ స్కీంలో 14 శాతం 'యాజమాన్య పిఎఫ్ వాటా' చెల్లిస్తున్నారని, ఎల్ఐసిలో ఇప్పటికీ అది 10 శాతమే అన్నారు. 2022, నవంబర్ నుంచి బ్యాంకుల్లో వేతన సవరణ బకాయి పడితే, ఇప్పటికే చర్చలు మొదలయ్యాయని, ఎల్ఐసి ఃలో ఇంతవరకు ఆ ఊసే లేదని అన్నారు. ఇలా ప్రతి చిన్నా, పెద్దా సమస్య పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ బీమా ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతోందన్నారు. ఇదే ధోరణి కొనసాగితే, రాబోయే రోజుల్లో ఐక్య ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో యూనియన్ల నేతలు ఎల్లారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పద్మజ, అక్బర్, రాజు, వారిజాతమ్మ , పర్వీన్, కుమార్, శ్రీకృష్ణ, వసుప్రద, కస్తూరి పాల్గొన్నారు.

పంచాయతీలను అభివృద్ధి చేశాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కలసపాడు

పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే సుధ

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను జగనన్న సంక్షేమ పథకాలతో, ప్రభుత్వ నిధులతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని, ఇచ్చిన హామీలలో 98 శాతం పూర్తిచేశామని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ డి సుధ తెలిపారు. మంగళవారం మండలంలోని పిడుగుపల్లె గ్రామపంచాయతీలో గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలోనూ ప్రజలకు అన్ని వసతులు కల్పించామని చెప్పారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు, మంచినీటి వసతులు, ఇలా ప్రతి ఒక్కటీ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అంకన్న గోవిందమ్మ, జడ్‌పిటిసి అంకన గురివిరెడ్డి, రాజుపాలెం సర్పంచ్, ఎంపిపి సుధా రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్య క్షుడు, భాస్కర్ రెడ్డి, ఎంపిడిఒ మహబూబ్‌బి, తహశీల్దార్ రవీంద్రారెడ్డి, ఎంపిపి నిర్మల నారాయణ, లిడ్ క్యాప్ డైరెక్టర్ సుదర్శన్, సింగల్ విండ్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి పురుషోత్తంరెడ్డి, కార్యకర్తలు, ప్రజలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు అందరూ పాల్గొన్నారు.

రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలి

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

మండలంలోని బోడెద్దులపల్లె ఉర్దూ పాఠశాలలో గేటు మీద పడి మూడో తరగతి విద్యార్థి హుసేన్ మృతిచెందాడని, విద్యార్థి కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరి, గల్ల శాంతయ్య డిమాండ్ చేశారు, మంగళవారం వారు ఉర్దూ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శాంతయ్య మాట్లాడుతూ ప్రాథమిక ఉర్దూ పాఠశాల గేటు నాడు - నేడులో పనుల్లో నాసిరకం పనులు చేయడం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందన్నారు. స్కూల్ కమిటీ ఆధ్వర్యంలో బాధ్యత కుటుంబానికి జిల్లా విద్యాశాఖ అధికారులు వారి బృందం పరిశీలించి. కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్ట తరపున ఆందోళన చేపడుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జమాలపల్లె స్థానిక నాయకులు రెడ్డిబాష, దర్బార్ పాల్గొన్నారు.

పాఠశాల సందర్శనలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నేటి బస్సు యాత్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా చేపట్టిన బస్సుయాత్ర బుధవారం ప్రొద్దుటూరుకు రానుందని, ఈ యాత్రను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్‌బేగం కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ బస్సు యాత్ర జులై 28న ప్రారంభమైందన్నారు. ఈనెల 8న విజయవాడలో బహిరంగ సభతో ముగుస్తుందన్నారు. మత్తుపదార్థాలను నిషేధించాలని, మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని కోరారు. బుధవారం బస్సు యాత్ర పోరుమామిళ్ల, బద్వేల్, కడప మీదుగ ప్రొద్దుటూరు శివాలయం సర్కిల్‌కు సాయంత్రం నాలుగు గంటలకు చేరుకుంటుందన్నారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కూడా బిజెపికి వంత పాడుతోందన్నారు. మహిళల రక్షణ కోసం జరుగుతున్న ఈ బస్సు యాత్రను మహిళలు, ప్రజలు విజయవంతం చేయాలని ముంతాజ్ కోరారు. సమావేశంలో మహిళా సంఘం కార్యదర్శి వెంకటసుబ్బమ్మ, ఉపాధ్యక్షులు గుర్రమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముంతాజ్‌బేగం

చంద్రబాబు పర్యటనకు తరలిరండి : మాజీ ఎమ్మెల్సీ

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పులివెందుల పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి పులివెందుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం జిల్లాలోని కొండాపురం, పులివెందులలో చంద్రబాబు పర్యటిస్తున్నట్లు తెలిపారు. కొండాపురం అనంతరం పులివెందులలో సాయంత్రం మార్కెట్ యార్డ్ నుంచి పూలంగళ్ల సర్కిల్ వరకు ర్యాలీగా వచ్చి అక్కడ చంద్రబాబు ప్రసంగం చేస్తారన్నారు. సమావేశంలో టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, నల్లగారి భాస్కర్‌రెడ్డి, మా బాషా పాల్గొన్నారు.

సింహాద్రిపురం : తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అజ్జుగుట్ట రవితేజరెడ్డి యువతకు పిలుపునిచ్చారు మంగళవారం ఆయన స్థానిక కార్యాల యంలో మాట్లాడుతూ మాజీ సీఎం నారా చంద్రబాబు ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా బుధవారం సింహాద్రిపురం నుంచి బలపనూరు మీదుగా పులివెందులకు చేరుకుంటారన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. గత టిడిపి హాయంలోనే పులివెందుల అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ముఖ్యంగా రైతులకు సంబంధించి రైతురథం కార్యక్రమంలో భాగంగా అర్హతగల ప్రతి రైతుకూ ట్రాక్టర్లను అందజేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాలకు ఏ మాత్రం న్యాయం న్యాయం చేయడం లేదని ఆయన పేర్కొన్నారు.

అజ్జుగుట్ట రవితేజరెడ్డి

జమ్మలమడుగు రూరల్ : సాగునీటి ప్రాజెక్టులు విధ్వంసంపై యుద్ధభేరికి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జమ్మలమడుగు నియోజకవర్గంలో బుధవారం ఉదయం రోడ్ షో కార్యక్రమం ఉంటుందని, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కొండాపురం గ్రామ శివారులో ఉన్న గండికోట లిఫ్ట్, సి.బి.ఆర్ లిఫ్ట్‌ను పరిశీలించి, అనంతరం పులివెందులలో జరిగే బహిరంగ సభకు హాజరవుతారని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మోరగుడి మూడు రోడ్లు, రామిరెడ్డిపల్లి మోటు, పెద్ద పసుపుల మోటు, పాత బస్టాండ్, సాయిబాబా గుడి మీదుగా ముద్దనూరు, కొండాపురం, మీదుగా పులివెందులకు చేరుకుంటారన్నారు.

కార్యకర్తలను రెచ్చగొట్టేందుకే బాబు పర్యటన

పులివెందుల రూరల్ : బుధవారం చంద్రబాబు నాయుడు పులివెందులలో పర్యటనకు సంబంధించి ఇక్కడ ఉన్న కార్యకర్తలను రెచ్చగొట్టి మళ్లీ ఫ్యాక్షన్‌గా చూపించడానికి ఆయన వస్తున్నారని పురపాలక చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, ఏపి పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైయస్ మనోహర్‌రెడ్డి నివాసం వద్ద మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల అభివృద్ధిపై తాము చర్చకు ఎప్పుడైనా సిద్ధమన్నారు. అబద్దాన్ని 100 సార్లు చెబితే అది ప్రజలు నమ్ముతారని ఒక ఆలోచనలో చంద్రబాబు ఉన్నారని తెలిపారు. ప్రజలు కూడా విజ్ఞానవంతులయ్యారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లి కిషోర్, డేని, సిద్దయ్య, నూరుల్లా ఉన్నారు.

క్రైం కార్నర్

హత్య కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

సోమవారం ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో హత్యోదంతం వెలుగులోకి రావడంతో ఆ ప్రాంత ప్రజలు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. అసలు నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్‌పి ప్రేర్ణకుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ మంజునాథరెడ్డి సిబ్బందితో కుటుంబసభ్యుల సమక్షంలో అక్కడ ఉన్న మట్టిని తొలగించి అందులో ఒక మగ శవం ఉండడం గమనించారు. జిల్లా హాస్పిటల్ డాక్టర్ను పిలిపించి పోస్టుమార్టం నిర్వహించగా మృతుని శరీరంపై 8 గాయాలున్నట్లు గుర్తించారు. సతీష్‌కుమార్ భార్య శాంతి ఫిర్యాదు మేరకు విచారించారు. చేపట్టి నిందితుడు పుట్టి జయ కిషోర్‌కుమార్‌ను విచారించగా సతీష్ తను కలిసి ఇంట్లో మద్యం సేవించినప్పుడు డబ్బులు విషయమై గొడవ జరిగిందని, తన వద్ద ఉన్న కత్తి తీసుకుని పొడిచి చంపి,ఇంటి వెనక గది మట్టిలో కప్పినట్లు నేరం అంగీకరించాడన్నారు. సమావేశంలో ఒకటవ పట్టణ సీఐ రాజారెడ్డి, రెండో పట్టణ సీఐ ఇబ్రహీం, ఎస్ఐ మంజునాథరెడ్డి పాల్గొన్నారు.

రెడ్డి నగర్‌లో పట్టపగలే చోరీ

- 40 తులాల బంగారం అపహరణ

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక రెడ్డి నగర్‌లో పట్టపగలే మధుసూదన్‌రెడ్డి, సౌభాగ్యమ్మకు చెందిన ఇంట్లో చోరీ జరిగింది. దాదాపు 40 తులాల బంగారు అభరణాలు అపహరణకు గురైనట్లు బాధితురాలు సౌభాగ్యమ్మ తెలిపారు. డోజర్ రాఘవ ఇంట్లో రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి, సౌభాగ్యమ్మ బాడుగకు నివాసం ఉన్నారు. మధుసూదన్‌రెడ్డి ఇటీవల మృతి చెందాడు. సౌభాగ్యమ్మ కుమార్తె దామిణి, ధోరణితో కలిసి ఉంటున్నారు. సౌభాగ్యమ్మ కుమార్తె విజయవాడలో జూనియర్ డాక్టర్‌గా పని చేస్తూ ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఉద్యోగానికి రాజీనామా చేసి ఇంటి వద్దనే ఉన్నారు. అమెరికాకు వెళ్లేందుకు సిద్ధం చేసుకొనేందుకు వస్తువులు కొనుగోలు చేసేందుకు మంగళవారం ఉదయం కుమార్తె గజ్జల దామిణిరెడ్డితో కలిసి సౌభాగ్యమ్మ కడపకు వెళ్లగా, ధరణి అనే మరో కుమార్తె పాఠశాలకు వెళ్లింది. అ సమయంలో గుర్తు తెలియని దుండగులు ఇంటి తలుపులు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ తిరుపాల్ నాయక్ సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - చెన్నూరు

మండలంలోని ఉప్పరపల్లికు చెందిన తుంగ చంద్రశేఖర్ (58)పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. అతను పదేళ్లుగా కుటుంబానికి దూరంగా బతుకుతున్నారు. పొలం పండిస్తారు. అప్పుడప్పుడు ఇంటికి వెళ్లి వస్తుంటారు. మద్యానికి బానిసై, ఒంటరితనం, అప్పులు, ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తితో మద్యం మత్తులో పురుగుల మందు తాగి పొలం వద్దగల రూమ్‌లో సోమవారం రాత్రి చనిపోయాడు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిర్వహించి, విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు.

జాతీయ రహదారికి రైతులు సహకరించాలి : ఆర్‌డిఒ

మాట్లాడుతున్న ఆర్‌డిఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాల రైతులు జాతీయ రహదారి ఫోర్‌లైన్ ఏర్పాటుకు సహకరించాలని జమ్మలమడుగు ఆర్‌డిఒ జి.శ్రీనివాసులు కోరారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలోని సభా భవనంలో మంగళవారం జాతీయ రహదారి కోసం ఆయా మండలాల్లోని రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ కడప నుండి నంద్యాల వరకు జమ్మలమడుగు మీదుగా జాతీయ రహదారి నిర్మాణానికి జమ్మలమడుగు మండలంలో కన్నెలూరు, మోరగుడి, జమ్మలమడుగు, ఉప్పలపాడు గ్రామాల్లో, మైలవరం మండలంలో దొమ్మర నంద్యాల, పెద్దమొడియం మండలంలో గుండ్లకుంట, నాగిరెడ్డిపల్లె గ్రామాల మీదుగా ఈ జాతీయ రహదారి వెళుతుందన్నారు. మొత్తం 22 కిలోమీటర్లు నూతన రహదారి నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. జాతీయ రహదారి కావడంతో భూములు కోల్పోయిన రైతులకు ఒక ఎకరాకు కన్నెలూరు, జమ్మలమడుగు రైతులకు రూ.24,81,640 కాగా, మోరగుడి రైతులకు రూ.16,58,128, ఎస్.ఉప్పలపాడు వారికి రూ.12,75479 పరిహారం చెల్లిస్తారన్నారు. మైలవరం మండలంలోని దొమ్మరనంద్యాల వారికి రూ.14,28537, పెద్దముడియం మండలంలోని గుండ్లకుంట వారికి రూ.12,75,479, నాగిరెడ్డిపల్లె వారికి రూ.43,5000 ప్రతి ఎకరాకు ఇస్తారన్నారు. నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన రైతులకు తక్కువ ఉందని, తాము కలెక్టర్‌కు అదనంగా రూ.2లక్షల వరకు పెంచమని రైతుల తరపున పంపుతామన్నారు. ఇంటి స్థలాలకు, ఇళ్లకు, లే అవుట్లకు కూడా వాటి ధర మేరకు చెల్లించనున్నట్లు తెలిపారు. 2013-14 భూసేకరణ చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి ఎంత భూమి కోల్పోతే అంత పరిహారం చెల్లించనున్నట్లు తెలిపారు. జాబితాలో తమ భూములు కోల్పోయి పేరు రాకుండా ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు పత్రాలను అందజేయాలన్నారు. అనంతరం జాతీయ రహదారి జె.ఇ.ఇ సురేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మొత్తం రూ.195 కోట్లతో ఈ రహదారి నిర్మాణం ఉంటుందన్నారు. ఇందులోనే భూనిర్వాసితులకు, పెన్నానదిలో మరో వంతెన నిర్మాణానికి కేటాయించారన్నారు. మొత్తం 22 కిలోమీటర్లులో జమ్మలమడుగులో దాదాపు 14, మైలవరంలో 0.4, పెద్దముడియంలో 8 కిలోమీటర్లు రహదారి నిర్మాణం ఉంటుందన్నారు. సమావేశంలో జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం తహశీల్దార్లు, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీ

ప్రజాశక్తి - చక్రాయిపేట

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మహదేవపల్లె గ్రామ సచివాలయ నూతన భవనాన్ని మంగళవారం ఎంపీ, ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమాన్ని జడ్‌పిటిసి శివప్రసాద్‌రెడ్డి, మహదేవపల్లె సర్పంచ్ ఊరిమిండి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మండలంలో 1500 మంది మామిడి రైతులకు ఒకొక్కరి ఖాతాలో రూ.50వేలు ప్రకారం ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించిందన్నారు. విద్యుత్తు, భూముల సర్వే వంటి అంశాలపై ఎంపీ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా, ఆయన అక్కడే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించారు. కార్యక్రమంలో టూరిజం డైరెక్టర్ బెల్లం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎడి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, ఎంపీడీవో శివారెడ్డి, తహశీల్దార్ రాజసింహ నరేంద్ర, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, ఉద్యాన సహాయకులు వినోద్, హౌసింగ్ ఏఈ వసురప్ప, అగ్రికల్చర్ అధికారి నవంత్ బాబు, ఆర్టికల్చర్ అధికారి రెడ్డయ్య, సురభి వైద్యాధికారి డాక్టర్ శివప్రసాద్, అగ్రికల్చర్ ఏడి అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రుక్మాంధ్రరెడ్డి, ఎంపీటీసీలు, మోహన్‌రెడ్డి, వేదమూర్తి, గఫూర్, సర్పంచులు, అర్షద్‌బాషా, గంగయ్య, శ్రీధర్‌రెడ్డి, మల్‌రెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాసులు, పురుషోత్తం నాయక్, వైసిపి కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యలను తెలుసుకుంటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

గండి క్షేత్రంలో గోశాల స్థల పరిశీలన

జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో గోశాలకు మంజూరైన 4 ఎకరాల ప్రభుత్వ భూమిని మంగళవారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పరిశీలించారు. దాతల సహకారంతో బండ రాళ్ళను పగులగొట్టి, మట్టితో నింపి చదును చేస్తున్న పనిని చూసి ఆయన సంతృప్తి చెందారు. ఈ స్థలానికి ప్రహరీ, ముఖ ద్వారం, గోవులకు పెద్ద షెడ్డు నిర్మించుటకు నిధులు కేటాయించాలని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మెన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ ఎంపీని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

హామీలను సత్వరమే నెరవేర్చాలి : సిఐటియు

నిరసన వ్యక్తం చేస్తున్న యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలు కోరుతూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయ్ కుమార్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు కే.లక్ష్మీదేవి, జమ్మలమడుగు సిఐటియు సెక్రెటరీ విజయ్ తెలిపారు. మంగళవారం జమ్మలమడుగు మున్సిపాలిటీ మాస్టర్ పాయింట్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. కనీసం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారమైన సుప్రీంకోర్టు తీర్పు మేరకు పనికి తగ్గ వేతనం కూడా ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి 40 వేలకు పైగా ఉన్న మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ (ఆప్కాస్), సిపిఎస్ ఉద్యోగులు, క్లాప్ డ్రైవర్లు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు నాగన్న, కోశాధికారి శివన్న, మున్సిపల్ కార్మికులు గంగాధర్ పుల్లయ్య, మైఖేల్, రవి, దివాకర్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మిక సంఘ నాయకులు కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుటు నిరసన చేపట్టారు. ఉదయం 5.30 గంటలకు విధులు బహిష్కరించి వాహనాలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆపోసు విధానాన్ని రద్దు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వా లన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో నిరవధిక సమ్మెకు పోయేందుకు వెనుకాడబోమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంటి, సాల్మన్, పట్టణ కోశాధికారి రాఘవేంద్ర, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

వినతిపత్రం అందజేస్తున్న రెడ్యం రామకృష్ణారెడ్డి

దుంపలగట్టు టోల్ ప్లాజాగా పేరు మార్చాలని వినతి

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని పాటిమీదపల్లె సమీపంలో కడప-కర్నూలు జాతీయ రహదారిపై నిర్మించిన టోల్ ప్లాజా పేరు దుంపలగట్టు టోల్‌ప్లాజాగా మార్చాలని ఆ గ్రామ సర్పంచు రెడ్యం నాగవేణి, గ్రామ వైసిపి నాయకులు రెడ్యం రామకృష్ణారెడ్డి కోరారు. ఆ మేరకు మంగళవారం సంబంధిత ఉన్నతాధికారికి వినతిపత్రమిచ్చారు. పాటిమీదపల్లె టోల్‌ప్లాజాగా పేరును మార్చాలన్నారు. టోల్ ప్లాజాను దుంపలగట్టు పరిధిలో నిర్మించినట్లు రికార్డులో ఉందని, పరిశీలించి పేరు మార్పు చేయాలన్నారు. స్థానికంగా బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఏర్పాటుకు చర్యలు చేయాలని కోరారు.

ఐసిఎల్ కాలుష్యంపై అధికారుల పరీక్షలు

ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలోని ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం నుండి వెలువడుతున్న కాలుష్యంపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మంగళవారం పరీక్షల నిర్వహించారు. ఐసిఎల్ కర్మాగార పరిసర ప్రాంత ప్రజలు ఫ్యాక్టరీ నుండి నల్లటి నుసి వంటి పౌడర్ ఇళ్లల్లోకి వస్తోందని, తినుబండారాలపై పడడంతో అనారోగ్యం పాలవుతున్నామని, తగు చర్యలు తీసుకోవాలంటూ స్థానిక కౌన్సిలర్ ఎరికల్‌రెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ నాగేశ్వరరావు, కలెక్టర్ విజయ్‌రామరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఇందుకు స్పందించిన అధికారులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి సునీల్‌కుమార్, సిబ్బంది రామకృష్ణ, కౌన్సిలర్ ఎరికల్‌రెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

చాపాడు : మైదుకూరులోని ఓ ప్రయివేట్ పాఠశాల బస్సు వెనుక అద్దం లేకుండా విద్యార్థులను పాఠశాలకు తరలిస్తున్నా రవాణా శాఖ అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా వెనుకవైపున అద్దం లేని ప్రయివేట్ పాఠశాల బస్సులో విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి రావడం బాధాకరమన్నారు. విద్యా ప్రమాణాలు పాటించని స్కూల్ యజమాన్యాలపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

టిడిపితోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : టిడిపితోనే రాష్ట్ర ప్రజల భవిష్యతుకు గ్యారెంటీ ఉంటుందని టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. 14వ వార్డులో మంగళవారం భవిష్యతుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మస్తాన్ గోలే, మాజీ కౌన్సిలర్ టప్పా బాషా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, బోడెల బాబుల్‌రెడ్డి, తాటి శ్రీనివాసుల యాదవ్, నల్లబోతుల నాగరాజు, ఆవుల దస్తగిరి, పొందూరు రాజేష్‌నాయుడు, తమటం భరత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులకు బహుమతులు

జమ్మలమడుగు రూరల్ : సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు వివిధ భాగాలలో బహు మతులు సాధించారని ఆ కళాశాల కరస్పాండెంట్ పాలా నాగేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో ఆ విద్యార్థులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ పొన్నతోట రాజుచ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 439/2021

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, రెప్రజెంటేట్ బై బ్రాంచ్ మేనేజర్, మోడంపల్లి బ్రాంచ్, ప్రొద్దుటూరు. ...వాది

Vs

1. నూకల సత్యనారాయణ, S/o రామణయ్య, డోర్‌నెం.10/605, డిసిఎస్ఆర్ కాలని, మోడంపల్లి, ప్రొద్దుటూరు టౌన్ & మండలం.
2. పటాన్ సబ్బార్‌ఖాన్, S/o అబ్దుల్ జబ్బార్, R/o, D/No.16/55, దస్తగిరిపేట, ప్రొద్దుటూరు టౌన్.

...ప్రతివాదులు నెం.1&2

సమను

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా పై నెంబరు దావా యందు వాది ప్రతివాదులపై హైపోతికేషన్ అగ్రిమెంటు బాకీ విషయమై దావా దాఖలు చేసి వున్నారు. ప్రతివాదులకు సమనుకు గాను 11.08.2023వ తేదీన వాయిదా వున్నది. ప్రతివాదులకు ఆక్షేపణలున్న యెడల పైకోర్టులో ఉదయం 10.30గంటలకు వాయిదాకు హాజరయ్యి తెలుపుకొనవచ్చును. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

P. VIJAYA KUMAR, B.A.,B.L.,
Advocate, Proddatur.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

O.S.No. 111/2020

వంకదార ధనలక్ష్మిదేవి, W/o సుబ్రమణ్యం, హిందూ, 44 సం॥లు, భర్త పోషణ, డోర్‌నెం. 8/463, శివాజీవీధి, ప్రొద్దుటూరు. ...వాది

Vs

పోలంకి పవన్‌కుమార్, S/o వరదయ్య, హిందూ, 32 సం॥లు, వ్యాపారం, సాకిన్, డోర్‌నెం.4/1440, హనుమాన్‌నగర్, ప్రొద్దుటూరు. ...ప్రతివాది

సమను

పై నెంబరు దావాను వాది దావా మొత్తం వగైరాలు రాకోరి ప్రతివాది అయిన నీ పైన దాఖలు చేసి వున్నాడు. అట్టి దావా యందు నీకు ఏవైనా ఆక్షేపణలు వున్న యెడల 21/8/2023వ తేదీన ఉ॥10.30 గం॥లకు స్వయంగా కానీ, లాయరు గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును అని ఇందుమూలముగ తెలియజేయడమైనది.

వాయిదా తేది: 21/8/2023

//By Order of the Court//

ఎన్.వి.వరప్రసాద్
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

ఘనంగా తులసిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - వేంపల్లె

పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి 72వ పుట్టినరోజు వేడుకలను మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానికంగా ఆయన స్వగృహంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూలంరెడ్డి ధృవ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తులసిరెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు చేపట్టారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చి కేక్‌ను పంపిణీ చేశారు. గండి రోడ్డులో, రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో తులసిరెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. అన్నదానం చేశారు. మానవతా సేవా సంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, టిడిపి నాయకులు తులసిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శులు బీగాల రామకృష్ణ, తిరుమల శెట్టి వేమయ్య, ఉత్తన్న, జిల్లా కార్యదర్శి బాలం సుబ్బరాయుడు, బద్రి, మణికంఠ, అనిల్, సూరి, శివయ్య, కులాయప్ప, నాయకులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రత్యేక ఆహ్వానితులుగా సాత్రి శ్రీను

ప్రజాశక్తి - జమ్మలమడుగు

డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్స్ కమిటీ ప్రత్యేక అహ్వానితులుగా ప్రభుత్వం తనను నియమించినట్లు సాత్రి శ్రీను తెలిపారు. ఆ మేరకు మంగళవారం ఆయన కలెక్టర్ విజయ్ రామరాజును మర్యాద పూర్వకంగా కలిసి జిఒ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లా డుతూ ఆ ఉత్తర్వులను ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.కరికల్ వలవెన్ జారీ చేశారని తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే ములే సుధీర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా సాత్రి శ్రీను కలిసి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే, ప్రభుత్వ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసిన సాత్రి శ్రీను

ఓటర్ల జాబితాపై నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఓటర్ జాబితా సవరణలపై నిర్లక్ష్యం తగదని ఆర్‌డిఒ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఓటర్ జాబితా సవరణలో అధికారులకు సహకరించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఇవ్వాలన్నారు. మరణించిన వారి ఓటును తొలగించాలన్నారు. ప్రతి మంగళవారం సమావేశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సంఘం అధికారులు పాల్గొన్నారు.

పశుబీమాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపట్టిన పశు బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానశాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి సూచించారు. మండలంలోని చిన్నగురువలూరు పశువైద్యశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాడిపరిశ్రమను ప్రోత్సహిస్తోందన్నారు. రైతులు ఆర్థికంగా నష్టపోకుండా పశుబీమా అవకాశం కల్పించిందన్నారు. రైతులకు సబ్సిడీతో సమీకృత దాణా సరఫరా చేస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువులకు చర్మవ్యాధులు సోకకుండా టీకాలు వేస్తున్నారని తెలిపారు. పశువైద్యాధికారి సుదర్శన్‌రెడ్డిని స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మించిన పశువైద్య భవనాన్ని త్వరగా ప్రారంభించి అందుబాటులోకి తేవావాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శివ, రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికెళ్లి కుష్టు సర్వే చేయాలి

ప్రజాశక్తి - చాపాడు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అడిషనల్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఖాదరవల్లి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎన్ఎల్పీఇలో భాగంగా ప్రతి ఇంటిని ఆశా కార్యకర్తలు సందర్శించి, కుష్టు లక్షణాలున్న వాళ్లను గుర్తించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ కావ్య మాధురి, డాక్టర్ ఓబులేష్, డిపిఎంఒ శ్రీనివాసులు, సూపర్వైజర్ సరస్వతి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరుధాన్యాల పంటల సాగు విస్తీర్ణం పెంచాలి

ముద్దనూరు : పోషకాలు అందించే చిరు ధాన్యాల పంటలు సాగు విస్తీర్ణం పెంచాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకట సుబ్బయ్య రైతులకు సూచించారు. మండలంలోని కొలవలి గ్రామం రైతు భరోసా కేంద్రంలో మంగళవారం ఆత్మ వారి సౌజన్యంతో ఎడిఎ ఆధ్వర్యంలో చిరు ధాన్యాల పంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం జరిగిందన్నారు. కొర్ర, సజ్జ, రాగి, అండు కొర్రలు, జొన్నలు, సామలు వంటి చిరుధాన్యాల్లో మనిషికి అవసరమైన పోషకాలు కలిగి ఉంటాయన్నారు. రైతులు చిరు ధాన్యాల ప్రాముఖ్యతను తెలుసుకుని సాగు విస్తీర్ణం పెంచాలని సూచించారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో కనీసం 50 ఎకరాలు పంట సాగు అయ్యేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎటిబి04 రాగి విత్తనం మంచి దిగుబడి ఇస్తుందన్నారు. అనంతపురం పరిశోధన కేంద్రంలో రాగి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే కొర్రలో మహానంది, రేనాడు, గరుడ, సర్యనంది రకం విత్తనాలు నంద్యాల పరిశోధన కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. జొన్న పంట సాగు చేయాలని ఆసక్తి ఉన్న రైతులు ఎంటిజి-5 రకం అధిక దిగుబడిని ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ బిటిఎం రవికుమార్‌రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE : KADAPA

S.O.P.NO. 1/2023

1. Peram Rajasekhar Reddy, S/o P.Subba Reddy, aged 47 years, Hindu, Kapu, Cultivation, R/at D.No.2/143, Alavalapadu(Vi), & (Po), Vempalli (M), YSR Kadapa (District).
2. Peram Someswaramma, W/o P.Subba Reddy, aged 75 years, Hindu, Kapu, Dependant, residing at D.No.2/143, Alavalapadu (Vi&Po), Vempalli (M), YSR Kadapa (District).

...Petitioners

Vs

NIL. ...Respondent

GENERAL NOTICE

పైన తెలిపిన కేసులో పిటిషనర్స్ క్రింద తెలిపిన షెడ్యూల్‌లో Sucession Certificate కోసం కేసు వేసి వున్నాము. సదరు SOP No.1/2023 వాయిదాను 02/08/2023 వేసియున్నారు. సదరు కేసులో ఎవరికైన అభ్యంతరాలు ఉన్న యెడల 2/08/2023తేది ఉదయం 10.30 ని॥లకు పైన తెలిపిన రాజశ్రీ కోర్టు వారి యెదుట హాజరై తెలుపుకోవలెను.

SCHEDULE

Death of the Deceased Peram Subhashini @ Tupakula Subhashini, W/o Late T.Ramana Reddy, R/o Alavalapadu (Village), Vempalli (M), Kadapa (Dt).
(1) S.B.I.A/c No.11146213127, Pulivendula for Rs.24,430/-.
(2) I.D.B.I. Bank, Kadapa, SB/AC No.20710400000 2639 For Rs.5,000/-
(3) GEOJIT Bank, Kadapa For Rs.32,511/- For F.D.
(4) AGRI Gold Scheme, Customer I.D.No.SID/14234709 for Rs.21,600/-

//By the Order of Court//

B. VIJAYA KUMAR, B.A.,B.L.,
Advocate,
Kadapa. Cell: 8639056975.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT KADAPA

O.S.No. 142/2019

1. S.Venu Gopal, S/o S.Subbanna, aged 46 years, Hindu, Business, Residing at D.No.5/387-2, Ravindra Nagar, Kadapa City and District.
2. S.Venkateswarlu, S/o Late Venkata Subbanna, aged 52 years, Hindu, Business, residing at D.No.2/937-2-A, Nagarajupet, Kadapa City and District.
3. P.Padmavathi, W/o. Late P.Chandra Sekhar, aged 48 years, Hindu, Home maker, residing at Vijaya Durga Colony, near Builtup, Kadapa City and District.
4. P.Sai Kiran, S/o. Late P.Chandrasekhar, aged 25 years, Hindu, Doctor, residing at Vijaya Durga Colony, near Built-up, Kadapa City and District.
5. P.Chandana, D/o. Late P.Chandrasekhar, aged 23 years, Hindu, residing at Vijaya Durga Colony, near Builtup, Kadapa City and District.

...Plaintiffs

AND

15. Uppu Jayaprada, W/o U.Sankaraiah, aged 51 years, Hindu, Home Maker, residing at D.No.4-15-9, Venkateswarapeta, Proddatur Town, Kadapa District. ...Defendant No.15

NOTICE

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా పై దావా నందు రాజశ్రీ కోర్టు వారి ఆదేశం మేరకు మీ హాజరుకై 07/08/2023వ తేదీన వాయిదా వున్నది. కావున మీరు 07/08/2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకోవలెనని, లేని యెడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 07/08/2023

//By Order of the Court//

C.VIJAYA PRASAD
Advocate,
Kadapa. Cell: 9866878945.